జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం 9, డిసెంబర్ 2025 | www.prajajyothinews.com | పేజీలు :10

## కంటోన్మెంట్ వాణి కార్యక్రమం ద్వారా
# ప్రజల వద్దకే అధికారులు



- కంటోన్మెంట్ వాణి ఏర్పాట్ల పరిశీలనలో ఎమ్మెల్యే శ్రీగణేష్

వివరాలు2లో.





## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా
# సమస్యలు తాండవిస్తున్నాయి

- బాలానగర్ లో ఉన్న పీహెచ్సీ ఆసుపత్రిలో కనీస మౌలిక సదుపాయాలు లేవు
- తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి ప్రజల మీద రుద్దితే ఊరుకోం
- బీసీలకు మొదటి ద్రోహి బిజెపి రెండవ ద్రోహి కాంగ్రెస్
- ఈశ్వర చారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గం లో జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత నేడు నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించారు. మొదటగా వై జంక్షన్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం బాలానగర్ లోని పీహెచ్సీ ఆసుపత్రిని సందర్శించి అక్కడ వైద్యులు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. సరైన సదుపాయాలు లేకపోవడం చాలా ఇబ్బందికరంగా ఉందని అదేవిధంగా సొంత భవనంతో పాటు అధునాతన పరికరాలు ఎంతైనా అవసరం ఉందని అన్నారు. కెపిహెచ్బి లోని రమ్య గ్రౌండ్స్ వద్ద ఉన్న పాఠశాల పనులను పరి శీలించారు. గతంలో నిర్మాణం ప్రారంభమైన మధ్యలోనే ఆగిపోవడంతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానికులు ఎంఐజి నివాసాల మధ్య ఉన్న మద్యం

## అరుదైన పారాథైరాయిడ్ శస్త్రచికిత్స నిర్వహించిన కేర్

- 25 ఏళ్ల యువకుడికి మళ్లీ నడిచే శక్తి, జీవనోపాధి పునరుద్ధరణ



**హైదరాబాద్, డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి) :** కేర్ హాస్పిటల్స్ వైద్య బృందం ఒక అరుదైన, అత్యంత ప్రమాదకరమైన కేసును విజయవంతంగా చికిత్స చేసిందని కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 25 ఏళ్ల క్యాబ్ డ్రైవర్ షేక్ అబ్దుల్ ఖాదర్‌కు పారాథైరాయిడ్‌లో దాగి ఉన్న కణితి(ట్యూమర్) కారణంగా తీవ్ర మెటబాలిక్ బోన్ వ్యాధి వచ్చింది. ఈ సమస్య వల్ల అతను దాదాపు ఏడాది పాటు మంచానికే పరిమితమై, నిలబడడం, నడ శక్తిని కూడా కోల్పోయాడు. అతడి ఒక్కరే కుటుంబానికి ఆదుకునే వ్యక్తి కావడంతో ఈ వ్యాధి అతని కుటుంబం మొత్తం జీవనోపాధిని ప్రమాదంలోకి నెట్టింది. సర్జికల్ ఎండోక్రినాలజిస్ట్, సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ సంగీత ఝా నేతృత్వంలో జరిగిన సవివరమైన నిర్ధారణ పరీక్షల్లో, రోగనిర్ధారణ చాలా క్లిష్టమైన అరుదైన

వివరాలు 3లో..

## తొలి విడత పంచాయతీ ఎన్నికల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి):** జిల్లాలో డిసెంబర్ 11న జరగన ున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం అన్ని మండలాల్లో పోలింగ్ ఏర్పాట్లను కట్టుదిట్టం గా చేపట్టాలని

వివరాలు9లో..

## ట్రాఫిక్ మార్షల్ శివ కుమార్ ను అభినందించిన సైబరాబాద్ సీపీ, జాయింట్ సీపీ

- సీపీఆర్ తో ప్రాణం నిలిపిన మార్షల్



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి):**సీపీఆర్ చేసి ఓ వ్యక్తి ప్రాణం నిలిపిన జీడిమెట్ల ట్రాఫిక్ మార్షల్ శివకుమార్ ను సోమవారం సైబరాబాద్ సీపీ అవినాష్ మహ ంతి ,జాయింట్ సీపీ, ట్రాఫిక్ డా.గజరావు భూపాల్ అభినందించార ు.వివరాల్లోకి వెళితే. .జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సూరారం చౌరస్తాలో రహీం అనే వ్యక్తి శుక్రవా రం (డిసెంబర్ 5న) ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు.అక్కడే విధులు నిర్వహిస్తున్న జీడిమెట్ల ట్రాఫిక్ మార్షల్ శివకుమార్ వెంటనే స్పందించి అతడికి సీపీఆర్ చేశాడ ు.కొద్దిసేపటికి అతడు సృహలోకి రావడంతో,శివకుమార్

వివరాలు 5లో..

# బలి దానాలు వద్దు రాజ్యాధికారమే ముద్దు

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జాతీయ సంఘం అధ్యక్షులు బొంగు రఘు గౌడ్



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి 42 శాతం రిజర్వేషన్ కోసం ఆహుతైన బీసీ బిడ్డ సాయి ఈశ్వర చారి ఆత్మబలి దానానికి నివాళిగా సర్దార్ సర్వాయి పాపన్న జాతీయ సంఘం అధ్యక్షులు బొంగు రఘు గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారుఆత్మ హత్యలు పరిష్కారం కాదు ప్రజల ఆత్మ హత్యల పేరుతో కొంత మంది నాయకులు ఎదిగే ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు అమర వీరుల పక్షాన నిలబడి పోరాడే నాయకుడు కరువయ్యారు. తెలంగాణ ఉద్యమం లో బలిదానం చేసిన వారందరూ పేద కుటుంబాల వారే, ధనవంతులు కుటుం బాల నుండి కానీ రాజకీయ నేపథ్య కుటుంబం నుండి కానీ ఒక్కరు కూడా బలిదానం కా లేదు అని అన్నారు తెలంగాణ వచ్చాక అమరుల, ఉద్యమ కారుల త్యాగాల పునాదుల మీద ఎంతో మంది ప్రజా ప్రతినిధులుగా, నాయకులుగా, ధనవంతులుగా ప్రజా ధనాన్ని లూటీ చేస్తూ ఎదిగారు కానీ మన తెలంగాణ ప్రాంతం ఏ మాత్రం అభివృద్ధి చెందక పొగా కొన్ని కుటుంబాలే అభివృద్ధి చెందినవి అని అన్నారు ఒక్కరంటే ఒక్క అమరవీరుల కుటుం బాలను చేయూతనిచ్చే ప్రయత్నం ఏ ఒక్క ప్రభుత్వం కూడా దృష్టి పెట్టకపోవడం చూసు న్నాం, అమరవీరుల శవాల మీద పేలాలు ఏరుకుంటూ ఇప్పటికీ అమరుల పేరు చెప్పుకు ంటూ పదవులు పొందే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు 12 వందల మంది బలిదానం అం ఐతే ఎవరు లబ్ది పొందారు అని ప్రశ్నించారు ఒక్కరుకూడా ఆత్మహత్యాలు చేసుకునే ప్రయత్నం చేయవద్దు బతుకుండి బరిగీసి ప్రభుత్వాల మెడలు వంచుదాం బీసీ హక్కులను సాధించుకుందాం అని అన్నారు

# దివ్యాంగులకు ఆర్.ఎన్.టీ.బీ.సీ.ఐ మద్దతు

## -సీఆర్ పీఎఫ్ గ్రూప్ సెంటర్‌కు వీల్‌చైర్ల పంపిణీ



**హైదరాబాద్, డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి) :** రెనాల్ట్ నిస్సాన్ టెక్నాలజీ, బిజినెస్ సెంటర్ ఇండియా(ఆర్.ఎన్.టీ.బీ.సీ.ఐ), నేషనల్ సెంటర్ ఫర్ దివ్యాంగ్ ఎంపవర్‌మెంట్(ఎన్.సీ.డీ.ఈ)లో పారా స్పోర్ట్ అవకాశాలను మెరుగు పరచడం, దివ్యాంగ్ సిబ్బందికి మొబిలిటీ యాక్సెస్‌ను మెరుగు పరచడం లక్ష్యంగా కొత్త కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్) చొరవను ప్రారంభించినట్లు ఆర్.ఎన్.టీ.బీ.సీ.ఐ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ, జనరల్ అడ్మినిస్ట్రేషన్, ఫిజికల్ సెక్యూరిటీ హెడ్ బిను నాయర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇండియా కేర్స్ ఫౌండేషన్ సహకారంతో అమలు చేయబడిన ఈ ప్రాజెక్ట్, 5 స్పోర్ట్స్ వీల్‌చైర్లు, వీల్‌చైర్ యాక్సెసిబుల్ బస్సుతో సహా 20 కస్టమైజ్డ్ మొబైల్ వీల్‌చైర్‌లను సికింద్రాబాద్‌లోని సీఆర్ పీఎఫ్ గ్రూప్ సెంటర్‌కు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ హ్యాండోవర్ వేడుకను సీఆర్ పీఎఫ్ డైరెక్టర్ జనరల్ జి.పి.సింగ్, దివ్యాంగ్ సిబ్బంది తరపున అధికారికంగా పరికరాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నిస్సాన్ ఇంజనీరింగ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అకిరా హంజావా, ఆర్.ఎన్.టీ.బీ.సీ.ఐ నుండి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ, అడ్మినిస్ట్రేషన్, ఫిజికల్ సెక్యూరిటీ హెడ్ బిను నాయర్, సీఆర్ పీఎఫ్ నుండి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఇండియన్ పికిల్‌బాల్ లీగ్ ఫైనల్లో హైదరాబాద్ రాయల్స్



**హైదరాబాద్, డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి) :** ఇండియన్ పికిల్‌బాల్ లీగ్(ఐబీపీఎల్)లో హైదరాబాద్ రాయల్స్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. క్వాలిఫైయర్-1లో 4-2 సెట్ల తేడాతో పటిష్టమైన చెన్నై సూపర్ వారియర్స్ జట్టుపై సంచలన విజయం సాధించి నేరుగా గ్రాండ్ ఫైనల్‌లో అడుగుపెట్టిన తొలి జట్టుగా రికార్డు సృష్టించింది. తొలుత చెన్నై సూపర్ వారియర్స్ 2-0 ఆధిక్యంలో దూసుకెళ్లింది. చెన్నై స్టార్ ప్లేయర్ మిచ్ హార్గ్రీవ్స్ పురుషుల సింగి ల్స్‌లో 15-11తో విజయం సాధించడమే కాకుండా, హర్ష్ మెహతాతో కలిసి డబు ల్స్‌లోనూ అదే స్కోరుతో గెలిచి జట్టుకు శుభారంభం అందించారు. అయితే 0-2తో వెనుకబడిన దశలో హైదరాబాద్ రాయల్స్ అద్భుతంగా పుంజుకుంది. మహిళల సింగి ల్స్‌లో హైదరాబాద్ క్రీడాకారిణి మేగన్ ఫడ్జ్ తన విశ్వరూపాన్ని చూపించింది. టోర్నీలో అప్పట వకూ అజేయంగా ఉన్న చెన్నై క్రీడాకారిణి రూస్ వాన్ రీక్‌ను 15-13 తేడాతో ఓడించి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ విజయంతో ఊపు మీదకు వచ్చిన హైదరాబాద్, మహిళల డబుల్స్, నిర్ణయాత్మక గ్రాండ్ ర్యాలీలో 21-17తో చెన్నైని చిత్తు చేసి 4-2 తేడాతో ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకుంది. మరోవైపు ముంబై స్మాషర్స్ కూడా ఫైనల్ చేరింది. తొలుత ఎలిమినేటర్ లో లక్నో లియోపార్డ్స్‌ను 4-2 తేడాతో ఓడించి క్వాలిఫైయర్-2కు అర్హత సాధించింది. క్వాలిఫైయర్ 2లో పటిష్టమైన చెన్నై సూపర్ వారియర్స్‌ను కూడా 4-2 తేడాతో ఓడించి ఫైనల్‌లో అడుగుపెట్టింది.

# గ్రామాన్ని అభివృద్ధి చేస్తా ఆదరించండి

## - కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి
## - సుల్తాన్‌పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎల్గని ప్రభాకర్ గౌడ్



**రాజేంద్రనగర్, డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి)** సుల్తాన్ పల్లి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా నన్ను ఆదరించండి అని సర్పంచ్ అభ్యర్థి ఎలుగని ప్రభాకర్ గౌడ్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సుల్తాన్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అనుబంధ గ్రామమైన కేబి దొడ్డిలో సోమవారం సుల్తాన్ పల్లి గ్రామం మాజీ సర్పంచ్ దండు ఇస్తారి, స్థానిక నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎలుకని ప్రభాకర్ గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా నేను ఎన్నికల బరిలో నిలవడం జరిగిందన్నారు సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందితే ప్రభుత్వం తరఫున రావలసిన అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో గ్రామంలో మిగిలి ఉన్న సిసి రోడ్లు, అండగా డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సంబంధించిన పైపులైన్లు, విద్యుత్ దీపాలు లాంటివి అంచలంచెలుగా అభివృద్ధి చేస్తూ గ్రామాన్ని మండలంలోనే ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానన్నారు. గ్రామంలోని పెద్దలు మహిళలు యువకుల సహకారం వారి బలం తనకుందని అందరి సహకారంతో సర్పంచ్గా గెలవడం ఖాయమన్నారు. ప్రతి ఒక్కరు కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దండు ఇస్తారి, నాయకులు మల్లికార్జున్, శివకుమార్ గౌడ్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కంటోన్మెంట్ వాణి కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే అధికారులు

## - కంటోన్మెంట్ వాణి ఏర్పాట్ల పరిశీలనలో ఎమ్మెల్యే శ్రీగణేష్

**బోయిన్ పల్లి, డిసెంబర్ 8. (ప్రజా జ్యోతి):** ఈనెల 10 వ తేదీ బుధవారం వార్డు 2 రసూల్ పుర గన్ బజార్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించనున్న కంటోన్మెంట్ వాణి కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా చేపట్టవలసిన ఏర్పాట్లను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు . అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మీడియాతో మాట్లాడుతూ ప్రజల వినతులను రాష్ట్ర ప్రభుత్వ విభాగాలైన రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ, సివిల్ సప్లయ్, పోలీస్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు, కంటోన్మెంట్ బోర్డు సి ఇ ఓ తో పాటు హెల్త్, శానిటేషన్, ఇంజనీరింగ్, ఎలక్ట్రిసిటీ, వాటర్ డిపార్ట్మెంట్ అధికారులు నేరుగా స్వీకరించి, త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తారని, ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు తిరిగే పని లేకుండా కంటోన్మెంట్ వాణి ద్వారా వేదికను ఏర్పాటు చేస్తున్నానని కావున నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.



# గంగ్వార్ గ్రామ అభివృద్ధి నా లక్ష్యం:

## - సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ల సునీత రంగారెడ్డి
## - గ్రామ ప్రజల సమన్వయంతో గెలుపు దిశగా ప్రచారం

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి):** గ్రామ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గంగ్వార్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ల సునీత రంగారెడ్డి తమ ప్రచారాన్ని ఉధృతం చేశారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ, తన గెలుపు ప్రజల అభివృద్ధి కోసమేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పట్లోళ్ల సునీత రంగారెడ్డి మాట్లాడుతూ.. గంగ్వార్ గ్రామ సమగ్ర అభి వృద్ధే నా ఏకైక లక్ష్యమని, నేను ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల ను తక్షణమే పరిష్కరిస్తానని గంగ్వార్ గ్రామ ప్రజలకు ఆమె హామీ ఇచ్చారు. ?గ్రామంలోని తాగునీటి సమస్య, రోడ్ల నిర్మాణం, పారిశుధ్యం వంటి ప్రధాన సమస్యలన్నింటినీ శాశ్వతంగా పరి ష్కరించేందుకు కృషి చేస్తానని సునీత రెడ్డి తెలిపారు. ముఖ్యంగా ప్రజల సహకారం, మార్గదర్శకత్వంతో గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేయించి, గంగ్వార్ ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ప్రజలకు భరోసా ఇచ్చారు. గ్రామ ప్రజల మద్దతుతో ?పట్లోళ్ల సునీత రంగారెడ్డి తన ఎన్నికల ప్రచారాన్ని గ్రామ వార్డు మెంబర్స్ అభ్యర్థుల సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్నారు. గ్రామాభివృద్ధిలో అనుభవం కలిగిన వారందరినీ కలుపుకొని పోతూ, వారి సలహాలు, సూచనలతో ప్రజల సమస్యలకు మెరుగైన పరిష్కారాలను అన్వేషిస్తున్నారు. సునీత రంగారెడ్డి అభ్యర్థిత్వానికి పూర్తి మద్దతు ప్రకటించి, ఆమె గెలుపు కోసం చురుకుగా గ్రామ ప్రజలు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎన్నికల్లో తమకు కేటాయించిన 'బ్యాట్' గుర్తుకు ఓటు వేసి, తనను గెలిపించాలని పట్లోళ్ల సునీత రంగారెడ్డి గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "బ్యాట్ గుర్తుకు ఓటు వేద్దాం... అభివృద్ధి చేసుకుందాం..." అనే నినాదంతో ఆమె ప్రచారం కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.





# అరుదైన పారాథైరాయిడ్ శస్త్రచికిత్స నిర్వహించిన కేర్

## -25 ఏళ్ల యువకుడికి మళ్లీ నడిచే శక్తి, జీవనోపాధి పునరుద్ధరణ



**హైదరాబాద్, డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి)** : కేర్ హాస్పిటల్స్ వైద్య బృందం ఒక అరుదైన, అత్యంత ప్రమాదకరమైన కేసును విజయవంతంగా చికిత్స చేసిందని కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 25 ఏళ్ల క్యాబ్ డ్రైవర్ షేక్ అబ్దుల్ ఖాదర్‌కు పారాథైరాయిడ్‌లో దాగి ఉన్న కణితి(ట్యూమర్) కారణంగా తీవ్ర మెటబాలిక్ బోన్ వ్యాధి వచ్చింది. ఈ సమస్య వల్ల అతను దాదాపు ఏడాది పాటు మంచానికే పరిమితమై, నిలబడడం, నడ శక్తిని కూడా కోల్పోయాడు. అతడి ఒక్కరే కుటుంబానికి ఆదుకునే వ్యక్తి కావడంతో ఈ వ్యాధి అతని కుటుంబం మొత్తం జీవనోపాధిని ప్రమాదంలోకి నెట్టింది. సర్జికల్ ఎండోక్రినాలజిస్ట్, సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ సంగీత ఝా నేతృత్వంలో జరిగిన సవివరమైన నిర్ధారణ పరీక్షల్లో, రోగనిర్ధారణ చాలా క్లిష్టమైన అరుదైన ఇంట్రాథైరాయిడల్ పారాథైరాయిడ్ ట్యూమర్ ఉన్నట్లు వెల్లడైంది. పూర్తి ఖచ్చితత్వంతో చేసిన శస్త్రచికిత్స ద్వారా కణితిని విజయవంతంగా తొలగించారు. శస్త్రచికిత్స తర్వాత రోగి కేవలం మూడు వారాల్లోనే అద్భుతంగా కోలుకుంటున్నాడు. బ్రౌన్ ట్యూమర్ వాపు దాదాపు 50 శాతం తగ్గిందని తెలిపారు.

# వైశ్యబ్యాంక్ కాలనీలో పాదయాత్ర నిర్వహించిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



**బోయిన్‌పల్లి, డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి 119వ డివిజన్ పరిధిలోని వైశ్య బ్యాంక్ కాలనీలో సోమవారం కాలనీ వాసులు అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. కార్పొరేటర్ ముద్ధం నరసింహ యాదవ్. కాలనీ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన కార్పొరేటర్‌ను వాసులు జిహెచ్ఎంసి పార్క్ అభివృద్ధి, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు, పార్కులో ఐబాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే పార్కులో పెరిగిన పెద్ద పెద్ద చెట్ల కొమ్మలను తొలగించి శుభ్రత పనులు చేపట్టాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు. ఈ పాదయాత్రలో జిహెచ్ఎంసి నీకిల్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, కృష్ణ, ఓం ప్రకాష్, నవీన్ రెడ్డి, శానిటేషన్ సూపర్వైజర్ రాజు, కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, రాజు, శాందాస్, రత్నం, ప్రదీప్ కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తా

## కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

### -పెద్దషాపూర్ సర్పంచ్ అభ్యర్థి సునీత సత్యనారాయణ గౌడ్



**రాజేంద్రనగర్, డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి)** పెద్ద షాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ అన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ గ్రామంలో స్థానిక నాయకులు యువకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను సర్పంచ్ అభ్యర్థి దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో సర్పంచ్ గా పనిచేసిన అనుభవం ఉందని సర్పంచ్ గా పనిచేసిన సమయంలో గ్రామంలో ప్రభుత్వం నుంచి లక్షలాది రూపాయల నిధులు తీసుకువచ్చి సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, త్రాగునీటి సమస్య లేకుండా కాలనీలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు మరోసారి సర్పంచ్ గా ఎన్నికల బరిలో నిలబడే అవకాశం తన భార్య సునీతకు వచ్చిందని, ఈ సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచ్ గా గెలిపిస్తే ప్రభుత్వం నుంచి రావలసిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం నుండి మరిన్ని నిధులు తీసుకువచ్చి పెద్ద షాపూర్ గ్రామాన్ని మండలంలోనే ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానని అన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరి సహకారంతో సర్పంచ్గా గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గాదె రాజశేఖర్, రఘువీర్ పండిత్, గోపునామోని మల్లేష్ యాదవ్, రాఘవేందర్ యాదవ్, జిల్లా మల్లేష్, దేవులపల్లి నర్సింహా,శ్రీధర్ బాబు,జిల్లా జగదీష్, కపిల్ దేవ్, రంజిత్ గౌడ్, మహిపాల్, జిల్లా విశాల్, గాదె రామ్మోహన్, కుక్కల నరసింహ, బొర్రా చంద్ర శేఖర్, ఉదయ్ గౌడ్, సయ్యద్ గౌస్ పాషా, ఢిల్లీ శివ, కుక్కల యాదయ్య,జిల్లా శ్రీనివాస్, నాగం లక్ష్మణ్, కిషోర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచిగా గెలిపించండి మీ సేవకునిగా పనిచేస్తాం

### - కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి



**కేశంపేట డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి) ప్రతినిధి** గ్రామ ప్రజలు ఆదరించి సర్పంచిగా గెలిపిస్తే గ్రామానికి మీ సేవకుడిలా పనిచేస్తానని సుందరాపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి నేనావత్ భారతి చందు అన్నారు సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సుందరాపురం గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి ఓటర్లను కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు సర్పంచ్ అభ్యర్థి భారతి చందు మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తీర్చిదిద్దుతానని గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామంలో సమస్యలు వెంటనే పరిష్కరిస్తానని అన్నారు అదే కాకుండా గ్రామంలో మంచినీటి సరఫరా రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి తన వంతు కృషి చేస్తానన్నారు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందేలా చూస్తానన్నారు ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తానని హామీ ఇచ్చారు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను ఎన్ భారతి చందు ప్రజలను కోరారు

బలిదానాలు వద్దు రాజ్యాధికారమే ముద్దు

# హయత్‌నగర్‌లో ఘనంగా ఎం.ఆర్ బిర్యానీ సెంటర్ ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ విజయవాడ జాతీయ ప్రధాన రహదారికీ అనుకోని సర్వీస్ రోడ్డులో నూతనంగా ఎం.ఆర్ బిర్యానీ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిలుగా విచ్చేసి నిర్వాహకులు మహమ్మద్ రియాజ్ తో కలసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హయత్ నగర్ ప్రాంతంలో మాంసాహార ప్రియుల కోసం రుచికరమైన వంటకాలను అందించేందుకు హయత్ నగర్ లో ఏర్పాటు చేయ డం అభినందనీయం అన్నారు. ఎం ఆర్ బిర్యాని సెంటర్ నిర్వాహకులు కస్టమర్ల మన్ననలు అందుకుంటూ దినదిని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు మహమ్మద్ రియాజ్ మాట్లాడుతూ తమ వద్ద సరసమైన ధరలకు రుచికర తమైన చికెన్ బిర్యాని మటన్ బిర్యానీ సీ ఫుడ్ బిర్యాని వెజ్ బిర్యానీ సీ ఫుడ్ కర్రీ చికెన్ కర్రీస్ బోన్ తదితర మాంసాహార వంటకాలు అందుబాటు ధరల్లో లభిస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్,నాయకులు సంఘీ అశోక్, ఈట్టబోయిన నర్సింహా, మధు సుధన్ రెడ్డి, బీజేవైఎం నాయకులు ఎర్ర ప్రేమ్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు అఖిలేష్, బీజేవైఎం ఉపాధ్యక్షులు ప్రణవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంఘం నాయకులు కుంచె సాయి కిరణ్ గౌడ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** 42 శాతం బీసీ రిజర్వేషన్ కోసం సాయి ఈశ్వర చారి ఆత్మబ లిద ానయత్నం బీసీ, బహు జన సమాజాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. 42 శాతం రిజర్వేషన్ల విషయంలో . ఈ సంఘటనపై బీసీ సం ఘం సీనియర్ బీసీ సంఘం నాయ కులు కుంచె సాయి కిరణ్ గౌడ్ విచారం వ్యక్తం చేశారు. హక్కుల కోసం పోరాటం చేస్తున్న బీసీ యువకులు ఇలాంటి మార్గాన్ని ఎంచ ు కోవడం అత్యంత బాధాకరం . అని అన్నారు తెలంగాణ సాధన కోసం 1,200 మందికి పైగా బహుజన వర్గాల పిల్లలు ప్రాణాలు అర్పించారు. మళ్లీ అలాంటి బలిదానాలు మనకు అవసరం లేదు అని అన్నారు పోరా టమే మనకు సరైన మార్గమని ఆయన అన్నారు. మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. అది మన ఓటు, మన ఆత్మగౌరవం, మన రాజకీయ సంకల్పం ద్వారా సిద్ధించుకోవాలని అన్నారు బలిదానాలు వద్దు రాజ్యాధికారం దిశగా పోరాడాలని ఈ సందర్భంగా అన్నారు

## లేడీస్ పర్స్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి

### -సుల్తాన్‌పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి యాటకారి వెంకటేష్

**రాజేంద్రనగర్, డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి)** లేడీస్ పర్స్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సుల్తాన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఆటకారి వెంకటేష్ కోం రు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మం డలం సుల్తాన్ పల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ యాటకారి సిద్దేశ్వర్ ముదిరాజ్, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ లేడీస్ పర్స్ గుర్తుపై ఓటు వేయాలని ఓట ర్లను సర్పంచ్ అభ్యర్థి యాటకారి వెంకటేష్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలలో తనను గెలిపిస్తే గ్రామ అభివృద్ధి కొరకు నిరంతరం కష్టప డి సైనికులను పనిచేస్తానన్నారు. ప్రభుత్వం నుంచి రావలసిన సంక్షేమ పథకాలను ప్రతి లబ్ధిదారునికి అందే విధంగా కృషి చేస్తానన్నారు. గ్రామంలో మిగిలి ఉన్న పనులు అన్నిటిని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో నిధులు తీసుకొచ్చి అంచలంచలుగా అభివృద్ధి చేస్తానన్నారు గ్రామంలోని ప్రతి ఒక్కరి మద్దతు తనకు ఉందని సర్పంచ్ ఎన్నికలలో గెలవడం ఖాయం అన్నారు ప్రతి ఒక్కరూ లేడీస్ పర్స్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.



## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



**తలకొండపల్లి డిసెంబరు08 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం శ్రీహరి అనే యువకుడు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి సోమవారం శ్రీహరి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించి బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని డోకూరి ప్రభాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా 16వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లట్టుపల్లి జగ్గారెడ్డి, ఎస్ నరసింహ, బి. నరసింహ, చౌటి కుమార్, ఎండి బషీర్, ఎండి జాంగిర్, బి. రావ ుస్వామి, జెనిగనరసింహ తదితరులు ఉన్నారు.

## కిక్ బాక్సింగ్ పోటీలో బంగారు పతకం సాధించిన వేదను శాలువాతో సన్మానిస్తున్న కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

### వేద విజయంపై సంతోషంగా నిలిచిన కుటుంబ సభ్యులు



**బోయిన్ పల్లి, డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి మల్లికార్జున్ నగర్ కాలనీ రోడ్ నెం. 3 ముద్దం ఎంక్లేవ్ లో నివాసం ఉంటున్న పంతంగి గీత లక్ష్మీపతి దంపతుల పెద్ద కుమార్తె వేద రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలో బంగారు పతకాన్ని సాధించింది. ఈనెల 6, 7 తేదీల్లో సంగారెడ్డి జిల్లాలోని బీదర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆమె ప్రతిభ చూపి స్వర్ణ పతకం గెలుచుకుంది. వేద విజయాన్ని పురస్కరించుకొని, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆమెను శాలువాతో సన్మానించి, బొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించి రాష్ట్రం, దేశ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని వేదకు నా ఆశీస్సులు. భవిష్యత్తులో ఆమెకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాను అని తెలిపారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రోడ్డు మంజూరు



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 8(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ జీడిమెట్ల పరిధిలోని వుడ్స్ ఎంక్లేవ్ కాలనీ లో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో కాల నీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. ఇంచార్జి మం( తివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్డు మంజూరు చేయించిన లినియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ సందర్భంగా కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కాలనీ పరిధిలోని శివ ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, కాలనీ అధ్యక్షులు శివరామకృష్ణ, శ్రీహరి రెడ్డి, బిక్షపతి గౌడ్. అనంత రామ్ రెడ్డి. పాండురంగారావు. రాజేందర్ రెడ్డి, శివ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేసే వారినే ఎన్నికల్లో గెలిపించాలి

**- ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి**

**-రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**- పిల్లోనిగూడ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం నిర్వహించిన తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి)** ప్రజలకు సేవ చేసే వారినే సర్పంచ్ ఎన్నికల్లో గెలిపించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా



శంషాబాద్ మండలం పిల్లోనిగూడ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా బిజెపి పార్టీ బలపరిచిన పానుగంటి కల్పన రవీందర్ కు మద్దతుగా గ్రామంలో బిజెపి నాయకులు తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల బాగోగులు చూసుకునే అభ్యర్థిని ఎన్నుకొని గ్రామ అభివృద్ధి కొరకు సర్పంచ్ గా గెలిపించాలన్నారు. బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పానుగంటి కల్పన రవీందర్ కు ఎన్నికల అధికారులు కేటాయించిన ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, సర్పంచిగా గెలుపొందిన అనంతరం ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో ఎంపీ నిధులు తీసుకువచ్చి గ్రామంలో మౌలిక వసతులు సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సమస్య లేకుండా నూతన పైప్ లైన్లు వేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు ఇతర పార్టీ నాయకులు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# స్థలం పై డబ్బులు ఎవ్వరికీ ఇవ్వకూడదు

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.**

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 8(ప్రజా జ్యోతి)** బీరప్ప నగర్ లో రహదారి వెడల్పు పేరిట మరమ్మతులు చేస్తుంటే వాటర్ లైన్ పగిలి మూడు రోజులైతున్నప్పటికీ పట్టించుకోకపోవడం వల్ల నేడు బీరప్ప నగర్ ప్రజలు నిరసనను వ్యక్తం చేయడం జరిగింది. ఈ విషయాన్ని సిపిఐ నాయకత్వం కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఇవాళ సాయంత్రం లోగా మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఒకవేళ పరిష్కరించకపోతే రేపు ధర్నా నిర్వహిస్తామని ప్రజలంతా కలిసి హెచ్చరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ రోడ్డు వేసే క్రమంలో కొంతమంది అవసరాల కోసం రోడ్డు అలైన్మెంట్ ను మార్చడం వల్ల ఆ దారి వెంబడి ఉన్నటువంటి ఇంటి వాళ్లకు కొంత స్థలం ముందు భాగాన ఉండటం జరుగుతున్నది దీన్ని ఆసరాగా చేసుకుని కొంత మంది ఆ ఇంటి యాజమాన్యాల దగ్గర 50 గజాల వాళ్లకు 50,000, 80 గజాల వాళ్లకు లక్ష ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్టు ప్రజలు మాట్లాడుకుంటున్నారు ఈ విషయం సిపిఐ నాయకత్వానికి తెలియడం వల్ల నేడు బస్తి ప్రజలకు ఎవరు కూడా డబ్బులు ఇవ్వద్దని ఆ స్థలం



ప్రభుత్వానిదేనని రానున్న రోజుల్లో ఆ స్థలంలో పాదచారుల బాట ఏర్పాటు చేపిస్తామని కాబట్టి డబ్బులు ఇచ్చి మోసపోవద్దని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమావతి, లక్ష్మి, నాగ లక్ష్మి, భాగ్యమ్మ, సోమేశ్వరి, రవీందర్ రెడ్డి, పి ఎన్ రెడ్డి, సువర్ణ బాలాజీ, ఉమా, నర్సింహా, కళ్యాణి, సత్యమ్మ, యాదయ్య, యూసఫ్, వనజ, ప్రభాకర్ రెడ్డి లు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేస్తూ.. గ్రామాభివృద్ధికి పాటుపడతా

**- ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించండి**

**- ఈర్లపల్లి సర్పంచ్ అభ్యర్థి ముత్తంగి లావణ్య రాజశేఖర్**



**చేవెళ్ల డిసెంబర్ 08(ప్రజా జ్యోతి):** ప్రజలకు సేవ చేస్తూ గ్రామాభివృద్ధికి పాటుపడతానని ఈర్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి ముత్తంగి లావణ్య రాజశేఖర్ అన్నారు. చేవెళ్ల మండలం ఈర్లపల్లి గ్రామంలో స్థానిక ఎన్నికల ప్రచారం జోరు అందుకుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్తంగి లావణ్య రాజశేఖర్ ఉంగరం గుర్తుకు ఓటెయ్యాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. మహిళలు లావణ్య రాజశేఖర్ ప్రచారానికి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ముత్తంగి లావణ్య రాజశేఖర్ మాట్లాడుతూ... గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గత సర్పంచిగా గ్రామంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేశానని మరోసారి అవకాశం కల్పిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో మంచినీటి కొరత లేకుండా చేస్తానని, ఆడపిల్ల పుడితే బంగారు తల్లి పథకం ద్వారా రూ 5555 అందజేస్తానని, ఆడపిల్ల పెళ్లికి పుస్తెమెట్టెలు, గ్రామంలో వీధిలైట్లు, అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు, ప్రతి గల్లీలో సిసి రోడ్డు, అండర్ డ్రైనేజ్, బతుకమ్మ కుంటకు చుట్టూ వీధి దీపాలు వాకింగ్ ట్రాక్, ఎస్సీ బీసీలకు కమ్యూనిటీ హాల్, నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని ఈర్లపల్లి నుంచి ఎర్ర గూడ వరకు బీటి రోడ్డు కొరకు నిధులకు కృషి చేస్తానని గ్రామపంచాయతీ పక్కనే డ్వాక్రా బిల్డింగ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తానని ఇలా గ్రామాభివృద్ధికి ఉపయోగపడే అనేక కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. గ్రామ ప్రజలు మరోసారి అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని లావణ్య రాజశేఖర్ తెలిపారు.



# సర్పంచ్‌గా ఒక్క అవకాశం ఇవ్వండి

**- పాలమాకులను ఆదర్శంగా అభివృద్ధి చేస్తా**
**- ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి**
**- పాలమాకుల సర్పంచ్ అభ్యర్థి కోటేశ్వర్ గౌడ్**



**రాజేంద్రనగర్, డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి)** పాలమాకుల సర్పంచ్ గా ఒక్క అవకాశం ఇవ్వండి అని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పాలమాకుల సర్పంచ్ అభ్యర్థి కోటేశ్వర్ గౌడ్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలో స్థానిక నాయకులు, యువకులతో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కోటేశ్వర్ గౌడ్ ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికలలో పాలమాకుల గ్రామ సర్పంచ్ గా ఎంతో మందికి అవకాశం ఇచ్చారు కానీ గ్రామంలో ఎక్కడ అభివృద్ధి చేయలేదన్నారు. శంషాబాద్ మండలంలోని పెద్ద గ్రామపంచాయతీ పాలమాకుల గ్రామమని ఎంతోమంది సర్పంచులు, ఎంపీటీసీలుగా గెలిచారు కానీ గ్రామంలో కనీసం మౌలిక వస్తువులు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఇంత పెద్ద గ్రామపంచాయతీలో కనీసం గ్రామపంచాయతీ భవనం కూడా నిర్మించలేదంటే గత పాలకులు ఏ విధంగా గ్రామాన్ని పట్టించుకోలేదు అ-ర్థం చేసుకోవచ్చన్నారు. గ్రామంలో ఎక్కడ ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ప్రజలందరూ బ్రహ్మరథం పడుతున్నారన్నారు. దినిని దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా గ్రామ ప్రజలు, యువకులు, ఓటర్లు ఆలోచించుకొని ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. సర్పంచిగా గెలిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందించడానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామంలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, త్రాగునీరు సమస్య లేకుండా అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కంటోన్మెంట్ బోర్డు ఒకటవ వార్డు ఇంజనీర్ రాజేశ్వర్ పర్యటన బస్తీల్లో సమస్యలు పరిశీలన



**బోయిన్ పల్లి, డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డ్ ఒకటవ వార్డు ఇంజనీర్‌గా ఇటీవల బదిలీ అయిన రాజేశ్వర్ సోమవారం వార్డు పరిధిలోని పలు బస్తీలను సందర్శించారు. బాపూజీనగర్, కంసారిబజార్, చిన్నతోకట్ట, సంచరపురి కాలనీ ఫేజ 2, పెన్షన్‌లైన్ తదితర ప్రాంతాల్లో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు అంతర్గత రహదారులు గుంతలమయంగా మారడం, డ్రైనేజి అవరోధాలు, నూతన మ్యానహోల్స్ ఏర్పాటు అవసరం, వీధి పరిశుభ్రత వంటి అనేక సమస్యలను. ఇవన్నీ నిశితంగా పరిశీలించిన ఇంజనీర్ రాజేశ్వర్, సమస్యలను బోర్డు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పర్యటనలో జేపీ యూత్ అసోసియేషన్ సభ్యులు ఇంజనీర్‌కు వెంట ఉంటూ సహకరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ చౌహన్, దాఫేధార్ విజయ్, షకీబ్ హుస్సేన్, వరప్రసాద్, మోహన్, ముకేశ్ యాదవ్, జంపన రవి, ఇస్మాయిల్, చోటు తదితరులు పాల్గొన్నారు.




# కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

**- ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా**
**- ఈర్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి వనం ప్రవీణ రవీందర్ రెడ్డి**

**చేవెళ్ల డిసెంబర్ 08(ప్రజా జ్యోతి):** ఒక్కసారి అవకాశం ఇచ్చి సర్పంచిగా గెలిపిస్తే ఈర్లపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని ఈర్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి వనం ప్రవీణ రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం గ్రామంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈర్లపల్లి సర్పంచ్ గా ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాభివృద్ధికి పాటుపడతానన్నారు. గ్రామంలో కావాల్సిన వసతులను సమకూరుస్తానన్నారు. ప్రజలకు సేవ చేయడానికి సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను అభ్యర్థించారు.



కత్తెర గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

# ట్రాఫిక్ మార్షల్ శివ కుమార్‌ను అభినందించిన సైబరాబాద్ సీపీ, జాయింట్ సీపీ

**- సీపీఆర్‌తో ప్రాణం నిలిపిన మార్షల్**



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి):** సీపీఆర్ చేసి ఓ వ్యక్తి ప్రాణం నిలిపిన జీడిమెట్ల ట్రాఫిక్ మార్షల్ శివకుమార్ ను సోమవారం సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ,జాయింట్ సీపీ, ట్రాఫిక్ డా. గజరావు భూపాల్ అభినందించారు. వివరాల్లోకి వెళితే. . జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సూరారం చౌరస్తాలో రహీం అనే వ్యక్తి శుక్రవారం (డిసెంబర్ 5న) ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. అక్కడే విధులు నిర్వహిస్తున్న జీడిమెట్ల ట్రాఫిక్ మార్షల్ శివకుమార్ వెంటనే స్పందించి అతడికి సీపీఆర్ చేశాడు. కొద్దిసేపటికి అతడు స్పృహలోకి రావడంతో, శివకుమార్ అతడిని పక్కనే ఉన్న దవాఖానకు తరలించాడు. శివకుమార్ సకాలంలో స్పందించి సిపిఆర్ చేయడం, డాక్టర్లు ట్రీట్ మెంట్ ఇవ్వడంతో రహీం కోలుకున్నాడు.

# శివాలయం నగర్ ప్రాథమిక పాఠశాల పరిశీలించిన బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 8(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 సూరారం డివిజన్ పరిధిలోని శివాలయం నగర్‌లో ఉన్న మండల ప్రాథమిక పాఠశాలను డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ సందర్శించారు. సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా నిర్మాణంలో ఉన్న టాయిలెట్ బ్లాక్‌ను పరిశీలించి, పనుల నాణ్యతపై సూచనలు చేశారు. అదేవిధంగా అంగన్వాడీ సెంటర్ మరియు ప్రాథమిక పాఠశాలలో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. స్కూల్‌లో వాలంటీర్ లేకపోవడం, అంగన్వాడీ సెంటర్‌లో మహిళా హెల్పర్ లేకపోవడం తదితర సమస్యలను విద్యార్థులు మరియు స్థానికుల నుంచి తెలుసుకున్నారు. ఈ విషయాలను గౌరవనీయ ఎమ్మెల్యే కేపీ వివేకానంద దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని భాస్కర్ తెలిపారు. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా జరుగుతున్న నిర్మాణాల్లో నాణ్యతను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రాజశేఖర్ , స్థానిక నాయకులు డేవిడ్ , చంద్రశేఖర్ , రవికుమార్ , శివ తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ పదవికి ఫుల్ డిమాండ్



**తలకొండపల్లి డిసెంబరు08 (ప్రజాజ్యోతి):** ఉప సర్పంచ్ పదవికి తలకొండపల్లి మండలంలో ఆశావాదులు పెద్ద ఎత్తున ఓటర్లను ప్రభావితం చేసే పనిలో పడ్డారు. స్థానిక రిజర్వేషన్లు అనుకూలంగా రాకపోవడంతో వార్డు సభ్యునిగా పోటీ చేసి ఉప సర్పంచ్ పొందాలనే ఆకాంక్షలు మండలంలో పెద్ద ఎత్తున జోరు పెరుగుతుంది. పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవితో పాటు ఉప సర్పంచ్ పదవికి కూడా తీవ్ర డిమాండ్ నెలకొంది. రిజర్వేషన్లు కలిసిరాని చోట్ల, వర్డు మెంబర్‌గా గెలిచి ఉప సర్పంచ్ పదవి దక్కించుకోవాలని ఆశావహులు ప్రయత్నిస్తున్నారు. పంచాయతీ నిధులు, బిల్లుల చెల్లింపుల్లో సర్పంచ్, సెక్రటరీతో పాటు ఉప సర్పంచ్‌కు కూడా 'జాయింట్ చెక్ పవర్' ఉండటమే దీనికి ప్రధాన కారణం. మేజర్ పంచాయతీల్లో ఈ పదవి కోసం రూ. 5 లక్షల నుంచి 10 లక్షల వరకు ఖర్చు చేసేందుకు కూడా వెనకాడటం లేదు. వార్డు సభ్యులను తమ వైపు తిప్పుకోవడానికి భారీగా నగదు ఆఫర్లు కూడా ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# ఓల్డ్ ఏజ్ హోంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



**బోయిన్ పల్లి, డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి):**ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ ఆర్.ఆర్.నగర్‌లోని సీనియర్ సిటిజన్ ఓల్డ్ ఏజ్ హోంలో సోమవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్య నిపుణురాలు డాక్టర్ అరుంధతి వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. హెచ్.ఎల్.కాలనీ, ఆర్.ఆర్.నగర్, హస్మత్పేట్ తదితర ప్రాంతాల నుంచి పలువురు పాల్గొన్నారు. ఆరోగ్య పరిరక్షణ, ఆహారపు అలవాట్లు, రోజువారీ వ్యాయామం వంటి అంశాలపై డాక్టర్ అరుంధతి అవగాహన కల్పించారు.

# మినీ మేడారం సమ్మక్క- సారలమ్మ దేవస్థాన కమిటీ కొత్త అధ్యక్షుడిగా అల్లం రమేష్ యాదవ్

### శుభాకాంక్షలు తెలిపిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి



**కూకట్ పల్లి, డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్‌లోని శ్రీ మినీ మేడారం సమ్మక్క%−%సారలమ్మ దేవస్థాన కమిటీ నూతన అధ్యక్షుడిగా అల్లం రమేష్ యాదవ్ ను నియమించారు. ఈ సందర్భంగా పాపిరెడ్డి నగర్ కంటెస్టెంట్ అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి సమ్మక్కసారల దేవస్థాన కమిటీ నూతన అధ్యక్షుడు అల్లం రమేష్ యాదవ్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాయ రాజయ్య, కిరణ్, మాయ బాలనర్సయ్య, సుధాకర్, రాజేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. కొత్త అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అల్లం రమేష్ యాదవ్ దేవస్థాన అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం

### కేపీహెచ్‌బీ 5వ ఫేజ్ నూతన కార్యవర్గానికి గాదె శివ అభినందనలు

### బండి రమేష్ సారథ్యంలో అభివృద్ధికి హామీ

### త్వరలో ఇన్‌చార్జిని కలవనున్న కమిటీ సభ్యులు



**కూకట్‌పల్లి, డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని కూకట్‌పల్లి కాంగ్రెస్ యువ నాయకుడు గాదె శివ అన్నారు. కేపీహెచ్‌బీ 5వ ఫేజ్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొమ్మినేని వికాస్, జనరల్ సెక్రటరీ డి.వి.ఎస్ రాజు, అసోసియేషన్ సలహాదారు వి.వి రావులను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా గాదె శివ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూనే, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ సూచనలతో కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. నూతన కార్యవర్గంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. దీనిపై స్పందించిన అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. బండి రమేష్ సహకారంతో కాలనీ సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. త్వరలోనే అసోసియేషన్ కమిటీ సభ్యులంతా బండి రమేష్‌ను కలవనున్నట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# ఏకగ్రీవ బిఆర్ఎస్ సర్పంచులకు సన్మానం

### -అభినందించిన మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వేంకటేశ్





**తలకొండపల్లి డిసెంబరు08 (ప్రజాజ్యోతి):**రాబోయే రోజుల్లో రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం రాబోతుందని తలకొండపల్లి గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమనీ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పీటీసి ఉప్పల వేంకటేశ్ ధీమా వ్యక్తం చేశారు. తలకొండపల్లి మండలంలో జరుగుతున్న రెండో దశ సర్పంచ్ ఎన్నికలలో భాగంగా మండలంలోని మాదాయిపల్లి,కోరింతకుంట తాండాలకు చెందిన బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవం అయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం ఏకగ్రీవం అయిన మాదాయిపల్లి సర్పంచ్ గుల్ల సూధకర్,కొరింతకుంట సర్పంచ్ మూడవత్ సరోజ రవీందర్‌లను బిఆర్ఎస్ నాయకులతో కలిసి తలకొండపల్లి మాజీ జెడ్పీటీసి ఉప్పల వెంకటేశ్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో మారుమూల గ్రామాలైన మాదాయిపల్లీ,కోరింతకుంట తండాలో ఒక మంచి ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పే విధంగా ఏకగ్రీవం సర్పంచ్‌లను ఎన్నుకోవడం శుభప్రథమైన విషయం అన్నారు. గ్రామస్తులందరూ ఏకగ్రీవ సర్పంచులను ఎన్నుకోవడంపై రెండు గ్రామాల ప్రజలను ఉప్పల వేంకటేశ్ ప్రశంసించారు. తలకొండపల్లిలో బిఆర్ఎస్ పార్టీ ప్రభంజనం ఉందని చెప్పుకోవడానికి ఈ ఏకగ్రీవ సర్పంచ్‌లే నిదర్శనంగా చెప్పవచ్చు అన్నారు. ఏకగ్రీవం అయినా సర్పంచులు గ్రామాలను అభివృద్ధి పథకంలో తీసుకుపోయే విధంగా ప్రజలందరికీ అందుబాటులో ఉండి ప్రజా అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. బిఆర్ఎస్ ఏకగ్రీవ సర్పంచ్‌ల విషయంలో కాంగ్రెస్ విఫలమైన విషయాలలో ప్రజల్లోకి చొచ్చుకుని పోయియన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీ ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందన్నారు. కొరింతకుంట తాండాలో ఉప సర్పంచ్ నరసింహాలుతో పాటు వార్డు సభ్యులు మూడవత్ స్వాతి,మూడవత్ బాలు,మూడవత్ బీమా రాత్లావత్ శోభ,లక్ష్య,కుమార్,రమేష్‌లువార్డు సభ్యులుగా ఏకగ్రీవం అయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి పద్మ నరసింహ,మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,నాయకులు శక్రు,భీమా,గుల్ల శేఖర్,చరణ్,దశరథం రమేష్,వెంకటేశ్ ,రాములు శక్రు నాయక్,మాధవులు,అవుల రవి,సత్యం మరియు బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా సమస్యలు తాండవిస్తున్నాయి

### - బాలానగర్ లో ఉన్న పీహెచ్సీ ఆసుపత్రిలో కనీస మౌలిక సదుపాయాలు లేవు
### -తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి ప్రజల మీద రుద్దితే ఊరుకోం
### - బీసీలకు మొదటి ద్రోహి బిజెపి రెండవ ద్రోహి కాంగ్రెస్
### - ఈశ్వర చారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
### జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గం లో జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత నేడు నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించారు. మొదటగా వై జంక్షన్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం బాలానగర్ లోని పీహెచ్సీ ఆసుపత్రిని సందర్శించి అక్కడ వైద్యులు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. సరైన సదుపాయాలు లేకపోవడం చాలా ఇబ్బందికరంగా ఉందని అదేవిధంగా సొంత భవనంతో పాటు అధునాతన పరికరాలు ఎంతైనా అవసరం ఉందని అన్నారు. కెపిహెచ్బి లోని రమ్య గ్రౌండ్స్ వద్ద ఉన్న పాఠశాల పనులను పరిశీలించారు. గతంలో నిర్మాణం ప్రారంభమైన మధ్యలోనే ఆగిపోవడంతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానికులు ఎంఐజి నివాసాల మధ్య ఉన్న మద్యం దుకాణాల పైన ఫిర్యాదు చేయడంతో పాటు సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యాప్తంగా అభివృద్ధి జరిగింది అని అనుకున్నానే కానీ ఇక్కడ ఎక్కడ చూసినా సమస్యలే తాండవిస్తున్నాయని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు చేసింది ఏమీ లేదని పేదల సమస్యలు పరిష్కారమే కాలేదని అన్నారు. ప్రస్తుతం పార్టీలో జిల్లావ్యాప్తంగా కొనసాగుతున్న ఎమ్మెల్యేలు అందరూ బంగారు తెలంగాణ టీం వారిని వీరందరూ కలిసి ఉద్యమం చేసి పార్టీలో కొనసాగుతున్న వారిని అనగదొక్కి పైకి వచ్చారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న తెలంగాణ తల్లి విగ్రహాలను తొలగించి వాటిని మరల గాంధీ భవానికే పంపిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ తల్లిని తెలంగాణ తల్లిగా చిత్రీకరిస్తూ ప్రజలకు పైన రుద్దే ప్రయత్నం చేస్తున్నారని వీటిని తప్పనిసరిగా మూల్యం చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

# ఇందిరానగర్ లో నిరుపేదలకు అండగా ఉంటా

### - ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్ ఇందిరా నగర్ లో నూతన పైప్ లైన్ పనులు వాటర్ వర్క్స్ అధికారులు నిర్మాణం చేస్తున్న సందర్భంగా ఐడీపీఎల్ అధికారులు పనులకు ఆటంకం కలిగించిన నేపథ్యంలో వెంటనే కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆ ప్రాంతానికి వెళ్ళి ఎట్టిపరిస్థితుల్లో పనులు ఆపడానికి లేదని, ఇదంతా కూడా ఐడీపీఎల్ కు సంబంధించిన భూమి కాదని ఇప్పటికే ఇక్కడ డ్రైనేజ్, కరెంట్ లైన్లు, రోడ్లు నిర్మాణ పనులు పూర్తి అ-య్యాయని తెలిపారు. ఎంతో మంది నిరుపేదలు దాదాపు 70 ఏళ్ల నుంచి ఇక్కడ నివసిస్తున్న ఈ ప్రాంతంలో పనులు ఎలా అడ్డుకుంటారని దాదాపు 4 గంటలు అక్కడే బైఠాయించి పనులు ఆపేది లేదని, ఒకవేళ పనులు ఆపితే ఇక్కడే కూర్చుంటానని తేల్చి చెప్పడంతో పోలీస్ అధికారులు సర్దిచెప్పడంతో సంయమనం పాటించారు. అంతే కాకుండా అధికారులకు కాలనీ అంతా పనులు ఏ విధంగా చేశామో వివరించారు. అనంతరం వాటర్ వర్క్స్ అధికారులు పనులు కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ దాదాపు 70 ఏళ్ల నుంచి ఇక్కడ నివసిస్తున్న నిరుపేదలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని పెండింగ్ లో ఉన్న పనులు కూడా పూర్తి చేయాలని సంకల్పించుకున్నారని, ఇలా ఐడీపీఎల్ అధికారులు పనులు అడ్డుకుంటే నిరుపేదలను కాపాడుకోవడానికి దేనికైన సిద్ధం అని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్లోబల్ స్థాయిలో తెలంగాణ రాష్ట్రాన్ని హైదరాబాద్ నగరాన్ని నిలిపిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుంది

**- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కార్యక్రమం రాష్ట్ర అభివృద్ధి దిశగా మరో చారిత్రాత్మక అడుగుగా నిలిచింది**

**- టీపీసీసీ అధికార ప్రతినిధి, నేరేడ్కో తెలంగాణ ఉపాధ్యక్షులు డా.సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కార్యక్రమం రాష్ట్ర అభివృద్ధి దిశగా మరో చారిత్రాత్మక అడుగుగా నిలిచింది. తెలంగాణ రైసింగ్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్లోబల్ సమ్మిట్ ప్రారంభించారు. ఈ సమ్మిట్‌కు మొత్తం 44 దేశాల నుండి 154 మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరవడంతో తెలంగాణ గ్లోబల్ స్థాయిలో మరింత గుర్తింపు పొందుతోంది. ఈ సందర్భంగా వ్యాపారవేత్త డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ " ఈ మహత్తర అంతర్జాతీయ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం దక్కడం నాకు గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు అత్యంత శ్రద్ధగా, అత్యున్నత స్థాయి ప్రమాణాలతో నిర్వహించబడటం ప్రశంసనీయం. ఈ సమ్మిట్ తెలంగాణ భవిష్యత్ ప్రగతికి ఓ శక్తివంతమైన వేదికగా నిలుస్తుంది " అని తెలిపారు. ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్‌లో జరుగుతున్న ఈ సమ్మిట్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇన్నోవేటర్లు, పెట్టుబడిదారులు, విధాన నిర్ణేతలు, వ్యాపారవేత్తలను ఒకే వేదికపైకి తీసుకువస్తోంది అన్నారు. రాష్ట్రం ప్రకటించిన " తెలంగాణ రైజింగ్ విజన్ 2047 " లక్ష్యాలను సాకారం చేయడానికి ఈ కార్యక్రమం కీలకమైన పాత్ర పోషించనుందని, ఈ సమ్మిట్ కు పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులతో పాటు సినీ ప్రముఖులు, వివిధ సంస్థల ప్రతినిధులు, తెలంగాణ నేరేడ్కో అధ్యక్షులు మేక విజయ్ సాయి, శ్రీధర్ రెడ్డి, చలపతి రావు, సునీల్ చంద్రారెడ్డి, కృష్ణ రెడ్డి, మోడీ బిల్డర్ అశోక్, తెలంగాణ నేరేడ్కో ఎగ్జిక్యూటివ్ కమిటీ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిపిఐఎన్ ప్రైవేట్ లిమిటెడ్‌తో భాగస్వామ్యాన్ని పొడిగించిన బ్లాపుంక్ట్



**ఖైరతాబాద్,డిసెంబర్8(ప్రజాజ్యోతి0 :** కార్ ఇన్ఫోటైన్‌మెంట్ మరియు ఆడియో యాక్సెసరీస్‌లో విశ్వసనీయమైన పేరున్న బ్లాపుంక్ట్ ప్రైవేట్ లిమిటెడ్‌తో తన దీర్ఘకాల లైసెన్సింగ్ భాగస్వామ్యాన్ని 2041 వరకు పొడిగిస్తున్నట్లు ప్రతినిధులు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వ్యూహాత్మక పునరుద్ధరణ ప్రపంచ స్థాయి ఆటోమోటివ్ పరిష్కారాలను అందించడానికి ఆవిష్కరణ, నమ్మకం మరియు భాగస్వామ్య దృక్పథంపై నిర్మించిన 27 సంవత్సరాల సహకారం యొక్క కొనసాగింపును సూచిస్తుందన్నారు. కార్ ఆడియో మరియు కార్ యాక్సెసరీస్ రెండింటినీ కవర్ చేస్తూ, ఉత్పత్తి లభ్యతను పెంచడానికి మరియు అధిక పనితీరు గల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్‌ల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి ఓఈఎం లు మరియు ఆఫ్టర్‌మార్కెట్‌తో లోతైన సహకారాన్ని నడిపించడం ఈ భాగస్వామ్యం లక్ష్యం అని అన్నారు. దాదాపు మూడు దశాబ్దాలుగా, ప్రపంచంలోని అత్యంత డైనమిక్ ఆటోమోటివ్ మార్కెట్లలో ఒకటైన బ్లాపంక్ట్ నాణ్యత, ఆవిష్కరణ మరియు కస్టమర్ విశ్వాసం కోసం బలమైన ఖ్యాతిని నిర్మించడంలో బ్లాపంక్ట్ కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ పొడిగింపుతో స్మార్ట్, కనెక్ట్ చేయబడిన ఇన్ కార్ ఇన్ఫోటైన్‌మెంట్ మరియు అనుబంధ పరిష్కారాలకు పునాది వేస్తున్నామన్నారు.

# ఓటర్లు డబ్బు మద్యం ప్రలోభాలకు లొంగొద్దు

**- నిజాయితీగా ప్రజాసేవ చేసేవారికే ఓటు వెయ్యాలి**

**- సమాచార హక్కు వికాస సమితి(అర్టిఐ) చేవెళ్ల మండల కార్యదర్శి మంగలి ఆంజయ్య**

**చేవెళ్ల డిసెంబర్ 08(ప్రజా జ్యోతి):** స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులు అధికంగా ఖర్చు పెట్టి అప్పుల పాలు కావద్దని సమాచార హక్కు వికాస సమితి(అర్టిఐ) చేవెళ్ల మండల కార్యదర్శి మంగలి ఆంజయ్య అన్నారు. మండలంలో సర్పంచి, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు డబ్బులతో ఏకగ్రీవం చేసుకోవడానికి ప్రయత్నంలో ఉన్న అభ్యర్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ...అభ్యర్థులు స్థానిక ఎన్నికల్లో గెలవడానికి ముందుగా ఎన్నికల్లో ఓటర్లకు మద్యం, విందు కార్యక్రమాలకు ఖర్చు చేసే డబ్బులు గెలిచిన తరువాత ప్రభుత్వం గ్రామపంచాయతీకి విడుదల చేసే నిధుల నుండి ఖర్చును పూడ్చుకునే అవకాశం సాధ్యం కాదనీ సమాచార హక్కు వికాస సమితి ముందుగా హెచ్చరిక తెలియజేస్తుందని అన్నారు. గ్రామానికి వచ్చిన నిధులను పనులు నిమిత్తం మాత్రమే పారదర్శకంగా ఖర్చు చెయ్యాలని సమాచార హక్కు చట్టం ప్రకారంగా పంచాయతి రాజ్ శాఖ సర్కులర్ 7240 ప్రకారంగా ప్రతీ విషయం ప్రజలందరూ తెలుసుకునే హక్కు ఉందని ప్రజలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. పంచాయతి రాజ్ శాఖ సర్కులర్ 7240 ను ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయంలో సూచిక బోర్డుపై ప్రజలందరికీ తెలిసేలా ఏర్పాటు చెయ్యాలన్నారు. నిధులను పక్కదారి పట్టించిన దుర్వినియోగం చేసినా, సొంతానికి వాడుకున్న, తప్పుడు లెక్కలు చూపిన ప్రజలు ఆధారాలతో ఫిర్యాదు చేసినప్పుడు జిల్లా కలెక్టర్ విచారణ జరిపించి, నిధులను రికవరీ చేసి, పదవి నుండి తొలగించే అవకాశం ఉందని, కాబట్టి ఎన్నికల్లో అధిక ఖర్చులు పెట్టి అప్పుల పాలు కావద్దని సూచించారు. ఓటర్లు డబ్బు, మద్యం, ప్రలోబాలకు లొంగి ఓటు వేయొద్దని, నిజాయితీగా ప్రజాసేవ చేసేవారికే ఓటు వెయ్యాలని ఓటర్లకు సూచించారు.



## పాలకుడిగా కాదు...సేవకుడిగా పని చేస్తా

**- కత్తెర గుర్తుకే ఓటు వేసి గెలిపించండి**

**- గుండాల గ్రామ సర్పంచ్ అభ్యర్థి నక్క బుచ్చిరెడ్డి**

**చేవెళ్ల డిసెంబర్ 08(ప్రజా జ్యోతి):** సర్పంచ్ గా గెలిపిస్తే పాలకుడిగా కాకుండా ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని గుండాల గ్రామ సర్పంచ్ అభ్యర్థి నక్క బుచ్చిరెడ్డి అన్నారు. సోమవారం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకు తిరిగి అవకాశం ఇవ్వాలని కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా సంక్షేమం గ్రామ అభివృద్ధి లక్ష్యంగా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అన్నారు. గ్రామంలో ప్రజలం దరికీ అందుబాటులో ఉం టూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. పాలకుడిగా కాకుండా ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని ఒక్కసారి అవకాశం ఇవ్వాల ని కత్తెర గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.



# ఆదరించండి చిన్న రావిరాలను అభివృద్ధి చేస్తా

**చిన్న రావిరాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పబ్బతి బాలకిషన్ గౌడ్**



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 08(ప్రజాజ్యోతి)** మూడవ విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా అబ్దుల్లాపూర్ మెట్టు మండలం చిన్న రావిరాల గ్రామపంచాయతీ నుండి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన పబ్బతి బాలకిషన్ గౌడ్ తన ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి వృద్ధులను మహిళలను యువకులను కలుసుకొని ఆప్యాయంగా పలకరిస్తూ ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. తనను గెలిపిస్తే నాయకుడిగా కాకుండా సేవకుడిగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. చిన్న రావిరాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధి త్వరగా జరుగుతుందన్నారు. తాను సర్పంచిగా గెలుపొందితే గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఓటర్ల నుండి సానుకూలంగా స్పందన వస్తుండడంతో గెలుపుపై పబ్బతి బాలకిషన్ గౌడ్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. సర్పంచి తో పాటుగా పోటీ చేస్తున్న 8 వార్డులను కైవసం చేసుకుంటామన్నారు. తమ గ్రామంలో పోచమ్మ ఆలయ నిర్మాణంతో పాటు, బొడ్రాయి ప్రతిష్టాపన, విశ్వశాంతి కాలనీలో స్మశాన వాటిక ఏర్పాటు, రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఇందిరమ్మ కమిటీలో తాను సభ్యుడుగా ఉన్నానని ఈ క్రమంలో 27 ఇందిరమ్మ ఇళ్ళను తమ గ్రామానికి మంజూరు చేయించుకోవడం జరిగిందన్నారు. తాను సర్పంచ్ గా గెలుపొందిన తర్వాత మన గ్రామానికి మరో 50 ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి కాలనీలో త్రాగునీరు, సిసి రోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాల సమస్యలకు పరిష్కారం చూపుతానన్నారు. ఇల్లు లేని ప్రతి నిరుపేదకు సొంతింటి కల సాకారం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన



**శామీర్ పేట్, డిసెంబర్ 08, (ప్రజాజ్యోతి)** మత్తు పదార్థాల వినియోగం వల్ల వాటిల్లే నష్టాలను వివరిస్తూ మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కేంద్రం లో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పౌరసరఫరాల సారథ్యం లో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు మత్తు పదార్థాలకు బానిసైన వారి ఆరోగ్య పరిస్థితి, ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది అనే దానిపై అవగాహన కల్పించారు. చట్టవిరుద్ధమైన మత్తు పదార్థాలపై అవగాహన కలిగించి, అవి మన శరీరంలో కలిగించే ప్రతికూల ప్రభావాలను వివరించారు. ఈ కార్యక్రమం లో సంజీవ నాయక్, పద్మావతి, వీణ, శ్రీనివాస్, నాగేశ్వర్ రావు, సోని, శృజన కిషోర్, నరేష్, బాబు, జ్యోతి, స్పందన తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా హట్స్‌లో సమస్యలపై పర్యటన



**బోయిన్ పల్లి, డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి):** తిరుమలగిరి కాంగ్రెస్ సీనియర్ నేత వార్డు%-%07 కు చెందిన ఎన్. సరిత సోమవారం సాయిబాబా హట్స్ ప్రాంతాన్ని సందర్శించారు. స్థానిక సమస్యలను తెలుసుకునేందుకు నివాసితులతో మాట్లాడిన సందర్భంగా వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. ముఖ్యంగా కాలుష్యానికి దారితీస్తున్న నీటి లైన్ మార్పు, ఎక్స్‌టెన్షన్, సానిటేషన్ లోపాలు వంటి అంశాలను స్థానికులు ప్రస్తావించారు. సమస్యలను పూర్తిగా విని, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు సముచిత చర్యలు తీసుకుంటామని సరిత హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీను, మహేష్, అన్నూ, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ డిస్ట్రిక్ట్ 47వ బాస్కెట్‌బాల్ పోటీల విజేతలకు ట్రోఫీల అందజేత

### ట్రోఫీలను ప్రదానం చేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్



**బోయిన్ పల్లి, డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి):**కంటోన్మెంట్ వై ఎన్ సి ఏ గ్రౌండ్‌లో హైదరాబాద్ డిస్ట్రిక్ట్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జీ.ఎం. సంపత్ కుమార్ మెమోరియల్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఘనంగా ముగిశాయి. మొత్తం 40 రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో హైదరాబాద్ సిటీ పరిధిలోని కాలేజీలు, రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ విభాగాల నుంచి పురుషుల విభాగంలో 49 టీంలు, మహిళల విభాగంలో 12 టీంలు పాల్గొని జోష్‌తో పోటీపడ్డాయి. సోమవారం ఫైనల్స్ నిర్వహించగా, అనంతరం జరిగిన ట్రోఫీల బహూకరణ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్‌ని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన విజేతలకు ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాస్కెట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా టెక్నికల్ కమిషన్ ఛైర్మన్ నార్మన్ ఐజాక్, మాజీ ఇండియా కెప్టెన్ మొహమ్మద్ రిజ్వాన్, మాజీ అంతర్జాతీయ క్రీడాకారులు ఉమాకాంత్, బాలకృష్ణ రెడ్డి, హెడ్ కోచ్ యూజింగ్ జార్జ్, రిఫరీ పీటర్, సంతోష్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం..

### మోత్కుపల్లి గ్రామంలోని ప్రజలకు అండగా నిలుస్తున్న గ్రామ మాజీ సర్పంచ్ రామచందర్ (రత్నం)



**మొయినాబాద్ :డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి)**మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామానికి చెందిన బోడ పెంటమ్మ సోమవారం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ రాంచెందర్ (రత్నం) మృతురాలి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. గ్రామం లోని పేద ప్రజలకు అండగా నిలుస్తున్న గ్రామ మాజీ సర్పంచ్ రాంచెందర్ (రత్న) బోడ పెంటమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ.. గ్రామ మాజీ సర్పంచ్ రాంచెందర్ (రత్నం) మాట్లాడుతూ.. దేవుడు వారి కుటుంబానికి ధైర్యం ఇవ్వాలని భాగోద్వేగంతో పేర్కొన్నారు. పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను ముందుంటానని, మృతురాలి కుటుంబ సభ్యులకు ధైర్యం నింపారు. మాజీ సర్పంచ్ ఇచ్చిన చేయూతపై కుటు ంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరసింహ, అర్జునయ్య, ప్రహ్లాద్, శేఖర్, మోహన్, అంతయ్య, చంద్రమౌళి, రాజు, చంద్రయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా సుమన్ యాదవ్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 8(ప్రజా జ్యోతి)**జాతీయ బీసీ సంక్షేమ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం చంద్రగిరినగర్ కు చెందిన మాదగారి సుమన్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం నగరంలోని బీసీ కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మేడ్చల్లో అధ్యక్షులు నియమితులైన సుమన్ యాదవ్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడి పదవి బాధ్యతలు అప్పగించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్తశుద్ధితో పని చేస్తన్నానారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమేష్, హైదరాబాద్ ప్రెసిడెంట్ అభిలాష్ గౌడ్, శంకర్ ప్రవీణ్, సాయి, వర్షిత్ , కషాప్ రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 10న ఐడిపిఎల్ వర్కర్స్ కోపరేటివ్ హౌజింగ్ సొసైటీ....భగత్ సింగ్ నగర్ సొసైటీ ఎన్నికలు

### -కాలనీలో జోరందుకున్న ఎన్నికల ప్రచారం

**కూకట్ పల్లి, డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గం, కేపీహెచ్బి కాలనీ డివిజన్లోని భగత్ సింగ్ నగర్ కాలనీ (ఐడీపీఎల్ వర్కర్స్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్–టీబీసీ 259)సొసైటీ ఎన్నికలు ఈనెల 10న జరుగనున్నాయి. భగత్ సింగ్ నగర్ కాలనీ పేజ్–1 ఫేజ్–2, బాచుపల్లిలోని వెంచర్–2లో నివసిస్తున్న 474 మంది సొసైటీలో సభ్యులుగా ఉన్నారు. సొసైటీలో 9 మంది డైరెక్టర్ల ఎన్నిక కోసం రెండు ప్యానల్ లతో పాటు ఒక స్వతంత్ర అభ్యర్థి కలిపి 15 మంది బరిలో నిలిచారు. జనరల్ కేటగిరిలో 6, ఉమెన్స్ కేటగిరిలో 2, ఎస్సీ కేటగిరిలో 1 డైరెక్టర్లుగా ఎన్నిక కానున్నారు. ఎన్నికలలో గెలిచిన డైరెక్టర్లలో ఒకరు అధ్యక్షుడిగా, ఒకరు ప్రధాన కార్యదర్శిగా, ఒకరు ఉపాధ్యక్షుడిగా, ఒకరు కోశాధికారిగా, మిగిలిన ఐదుగురు డైరెక్టర్లుగా పనిచేస్తారు. సొసైటీ ఎన్నికల్లో డైరెక్టర్ల పదవుల కోసం భగత్ సింగ్ లెగసీ %ఽ% ప్రోగ్రెస్ ప్యానెల్ 9 మంది, కొండా రెడ్డి ప్యానల్లో 5 మంది, స్వతంత్రులుగా ఒకరు పోటీ పడుతున్నారు. ఇందులో భగత్ సింగ్ లెగసీ %ఽ% ప్రోగ్రెస్ ప్యానెల్ ఉమెన్స్ కేటగిరిలో 2, ఎస్సీ కేటగిరిలో 1 డైరెక్టర్లుగా పోటీ లేకుండా ఏకగ్రీవం అయ్యారు. జనరల్ కేటగిరి ఎన్నికల్లో డైరెక్టర్లుగా విజయం సాధించేందుకు బరిలో నిలిచిన అభ్యర్థులు జోరుగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు.

**పకడ్బందీగా సొసైటీ ఎన్నికలు**

భగత్ సింగ్ నగర్ కాలనీ సొసైటీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మేడ్చల్ జిల్లా డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ ఎలక్షన్ ఆఫీసర్ నాగలింగ చారి తెలిపారు. ఈనెల 10న భగత్ సింగ్ నగర్ కాలనీ ఫేజ్–1లోని సొసైటీ ఆఫీస్ లో ఉదయం 9 నుంచి సాయంత్రం 3 గంటల వరకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఎన్నికల్లో ఓటు వేయడానికి సొసైటీ సభ్యత్వ రసీదు, ఆధార్ ఓటరు కార్డు ఇతర గుర్తింపు కార్డు తప్పకుండా తీసుకురావాలన్నారు. జనరల్ అభ్యర్థులకు తెల్ల బ్యాలెట్ పేపర్, ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు ముగిసిన వెంటనే ఫలితాలు వెల్లడిస్తామన్నారు. సొసైటీ నిబంధనల ప్రకారం నూతన కార్యవర్గాన్ని ప్రకటించనున్నట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని కోరారు.

# గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

### -ప్రజలకు అందుబాటులో ఉంటూ వారిక సేవ చేయడమే లక్ష్యం

### -దుబ్బచర్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఆశీర్వదించి గెలిపించండి

### -దుబ్బచర్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కుమ్మరి సునీత సుధాకర్



**మహేశ్వరం,డిసెంబర్ 08,(ప్రజా జ్యోతి)** గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని దుబ్బచర్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థి కుమ్మరి సునీత సుధాకర్ అన్నారు. ఈ సంద ర్భంగా కుమ్మరి సునీత సుధాకర్ మాట్లాడుతూ గ్రామం గతంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం లక్ష్యంగా పనిచేస్తానని ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ, డ్రైనేజీ కాలువలు, తాగునీటి సౌకర్యం ప్రజల కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కోసం కృషి చేస్తానని అన్నారు. దుబ్బచర్ల గ్రామాన్ని మరింత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. దుబ్బచెర్ల గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని కుమ్మరి సునీత సుధాకర్ అన్నారు. అధికార పార్టీ కి దిన నాయకులను గెలిపిస్తే గ్రామ అభివృద్ధి మరింతగా జరుగుతుందని అధిక నిధులు తీసుకొచ్చే గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించడానికి నా వంతు కృషి చేస్తానని సునీత సుధాకర్ అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వస్తున్నానని ఆశీర్వదించి గెలిపించాలని కుమ్మరి సునీత సుధాకర్ కోరారు.

# అర్హులైన ప్రతీ నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు

### ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్

### మూడు చింతలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్

**శామీర్ పేట్, డిసెంబర్ 08, (ప్రజాజ్యోతి)** ప్రతి అర్హునికి గృహం అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్, మూడు చింతలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ లు అన్నారు. సోమవారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కేశవరం గ్రామానికి చెందిన గుడిసె స్వప్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రజా ప్రభుత్వ హాయంలో అర్హుడైన ప్రతి ఒక్కరికి గృహం నిర్మించి ఇవ్వడమే మా లక్ష్యం అని అన్నారు. మూడు చింతలపల్లి మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించడం మా బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం , మాజీ సర్పంచ్ పట్టా బాల నరసింహ, మూడు చింతలపల్లి మాజీ ఉపసర్పంచ్ వంగ వెంకటరమణారెడ్డి, కేశవరం, నారాయణపూర్ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేఖర్,మహేష్ నాయకులు గుర్రం బస్వారెడ్డి,లక్ష్మణ్, బాలకృష్ణ చారి, బొమ్మలపల్లి వెంకటేష్, మల్లేష్‌యాదవ్, రామస్వామి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు మహమ్మద్ యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.



# విధ్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి-దోమ ఎస్సై వసంత్ కుమార్ జాదవ్



**దోమ డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొంపల్లి లో సోమవారం నాడు విధ్యార్థులకు సైబర్ క్రైం,డ్రగ్స్,మత్తు మందులు సమాజానికి హాని కలిగించే పదార్థాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో దోమ ఎస్సై వసంత్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ...విద్యార్థులు పేస్ బుక్, ఇన్స్టాగ్రామ్,వాట్సాప్ వంటి సోషల్ మీడియా గ్రూపులో వచ్చే సందేశాలు చదవడం,ఓటిపి లు చెప్పడం వల్ల మన ఫోన్ హ్యాక్ చేసి అకౌంట్ లోని డబ్బులు దొంగిలించడం జరుగుతుందని, వీటి వల్ల అప్రమత్తం గా ఉండాలని తెలిపారు. ఈ వయసులో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని డ్రగ్స్, గుట్కా,పాన్ మసాలా వంటి వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు స్వరూప, ఉపాధ్యాయులు నరేందర్,సిఆర్పీ వెంకటేష్, మల్లేష్,కానిస్టేబుల్ వెంకటరెడ్డి,వెంకటయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# బషీరాబాద్‌లో ఫ్లాగ్ మార్చ్

## - ప్రశాంత ఎన్నికలకే పోలీసుల లక్ష్యం వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 08(ప్రజా జ్యోతి):** బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, నాయకత్వం వహించారు. పోలీసులు, క్యూ ఆర్ టీ బలగాలు సహా భారీగా సిబ్బంది పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ, రాబోయే ఎన్నికలు ఎటువంటి భయాందోళనల లేకుండా శాంతియుత వాతావరణంలో జరిగేలా పోలీస్ బందోబస్తు పటిష్ఠంగా ఉందని తెలిపారు. సున్నిత, అతి–సున్నిత గ్రామాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టినట్లు వెల్లడించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య, సబ్ డివిజన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తొలి విడత పంచాయతీ ఎన్నికల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టాలి

## - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 08(ప్రజాజ్యోతి):** జిల్లాలో డిసెంబర్ 11న జరగనున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం అన్ని మండలాల్లో పోలింగ్ ఏర్పాట్లను కట్టుదిట్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ హాలులో 8 మండలాల ఎంపీడీఓలు, తహసిల్దార్లతో జరిగిన జూమ్ సమావేశంలో మాట్లాడిన ఆయన, ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యానికి తావివ్వవద్దని హెచ్చరించారు. పోలింగ్ సిబ్బంది 10వ తేదీ ఉదయం 8 గంటలకు డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు హాజరై, మధ్యాహ్న భోజనం అనంతరం పోలింగ్ మెటీరియల్ తీసుకుని కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. చెక్‌లిస్ట్ ప్రకారం బ్యాలట్ పత్రాలు, సామగ్రి సరిగా ఉన్నాయో లేదో పరిశీలించాలని, పోలింగ్ స్టేషన్‌లో సీటింగ్ అరేంజ్‌మెంట్, సీక్రెట్ కంపార్ట్మెంట్‌ను నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఓటింగ్ గోప్యతను 100 శాతం అమలు చేయాలన్నారు. పోలింగ్ తో పాటు కౌంటింగ్ ప్రక్రియలు ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా సాగేందుకు అధికారులు సమర్థంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఉద్యోగుల కోసం పోస్టల్ బ్యాలట్ రేపటివరకు మండల ఎంపీడీఓ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటుందని తెలిపారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ, ఎనిమిది మండలాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుంచి ప్రక్రియ పూర్తయ్యే వరకు పోలీసులకు సెలవులు ఉండవని, కోడంగల్, తాండూర్ ప్రాంతాల్లో అదనపు పోలీసు దళాలు మోహరించనున్నట్లు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుదీర్, అడిషనల్ ఎస్‌పీ రాము నాయక్, డిఆర్వో మాంగీ లాల్, డిపిఓ జయసుధ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

## -సర్పంచ్ అభ్యర్థి కోటం మేఘమాల



**తాండూరు డిసెంబర్ 8 ప్రజా జ్యోతి:–** ఈనెల 11న జరగనున్న గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో తనను సర్పంచ్ గా గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గోనూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కోటం మేఘమాల స్థానిక ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి తాండూరు మండలం కరన్ కోట్ గ్రావ ాానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రాజ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్నప్పలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు యువకులతో కలిసి గ్రామంలోని ఇంటింటికి తిరిగి సర్పంచ్ అభ్యర్థి మేఘమాలకు ఓటు వేయాలని ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కోటం మేఘమాల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చారని చెప్పారు. ఎన్నికల అధిక ారులు కేటాయి ంచిన ఉంగరం గుర్తుకు ఓటు వేసి మేఘమాలను అత్యధి క మెజారిటీతో గెలిపి ంచాలని వారు కోరారు. గ్రామ సర్పంచిగా గెలిపి ంచండి గ్రావ ాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తావ ని చెప్పారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో గ్రా మంలోని పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రణాళిక చేసామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు మహిళలు యువకులు ఉన్నారు.

# వార్డు అభ్యర్థిగా గెలిపించండి వార్డు అభివృద్ధి నా లక్ష్యం

## 1వ వార్డు మెంబర్ అభ్యర్థి దోరేటి సుధాకర్





**బంట్వారం,డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి):** బంట్వారం గ్రామ పంచాయతీ 1వ వార్డు మెంబర్ గా నన్ను గెలిపించండి వార్డు అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని 1వ వార్డు అభ్యర్థి దోరేటి సుధాకర్ అన్నారు, సోమవారం బంట్వారం గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,,, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు 1వ వార్డుకు అధిక నిధులు తీసుకొచ్చి వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని వార్డు ప్రజలందరికీ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వార్డు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు, రోడ్లు డ్రైనేజీల నిర్మాణం తాగునీటి సౌకర్యాలను పెంచేందుకు ప్రాధాన్యత ఇస్తానని నాకు గ్రామ పంచాయతీ వార్డు సభ్యునిగా ఒక్క అవకాశం కల్పిస్తే వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని అన్నారు, గౌను గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో యువకులు దివాకర్, కృష్ణ, వెంకటేశం, అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం ధర్నా కేసులో పరిగి కోర్టుకు హాజరైన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

## రైతుల కోసం చేసిన పోరాటానికి కోర్టు కు హాజరు



**పరిగి, డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి):** రైతుల కోసం తన మద్దతు తెలుపుతూ నిర్వహించిన యూరియా ధర్నా నేపథ్యంలో నమోదైన కేసులో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సోమవారం పరిగి కోర్టుకు హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు యూరియా కోసం రోజులు తరబడి లైన్లలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడినప్పుడు, అసహనంతో రోడ్డెక్కిన రైతులకు అండగా మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి నిలబడ్డారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు %ష్ట్ర% ఆయన, బీఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ ధర్నా నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు కావడం జరిగింది. కేసు విచారణలో భాగంగా వారు సోమవారం పరిగి కోర్టుకు హాజరయ్యారు. రైతుల హక్కుల కోసం పోరాటం చేసినందుకు కేసులు పెట్టడం దురదృష్టకరమని, రైతుల కోసం తమ పోరాటం ఎప్పటికీ కొనసాగుతుందని ఈ సందర్భంగా మహేష్ రెడ్డి తెలిపారు.

